విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 25, జనవరి 2023

ప్రభుత్వాల మెడలు వంచి ఉక్కు పరిశ్రమను సాధించుకుంటాం

విశాలాంధ్ర-గుంతకల్లు : విశాఖ ఉక్కు పరిశ్రమ 32 మంది బలిదానంతో 26 వేల మంది రైతుల త్యాగాలతో స్థాపించిన సంస్థను ఆదానీ చేతిలో పెట్టేందుకు ప్రయత్నిస్తే వదిలే ప్రసక్తే లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సిపిఐ ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలనుద్ధేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ విశాఖ ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వ రంగంలో నే ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా నెల 23 ,24 తేదీల్లో చేపట్టిన రిలే నిరసన దీక్షల అనంతరం 25 తారికున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడుతున్నామని తెలిపారు.ఈనెల 30వ తారీఖున లక్ష మందితో మహా గర్జన కార్యక్రమానికి సిపిఐ ,ఏఐటియుసి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. 32 మంది బలిదానంతో స్థాపించినటువంటి సంస్థ 26 వేల మంది రైతుల త్యాగాలు ఉన్నాయన్నారు.అదేవిధంగా లక్ష మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్న సంస్థ అది అన్నారు.రెండు లక్షల నుండి మూడు లక్షల కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులు ఉన్న సంస్థ ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీని తరిమేలయని చూస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ పాల్గొన్నారు. ౖ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షత వహించిన దీక్షలో సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు,సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా

ఉపాధ్యక్షులు దేవేంద్ర ,ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య ,ప్రసాద్ ,మహిళా సమైక్య నియోజవర్గం కార్యదర్శి రామాంజినమ్మ, శివమ్మ ,సిపిఐ నాయకులు మల్లయ్య ,మాధవ్ ప్రకాష్ ,ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్ ,ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్,ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చంద్ర ,హమాలీలు చిదంబరం, లింగ,నాగరాజు,పాత గుంతకల్ హమాలీలు,మిల్లు హమాలీలు, ఎస్టేట్ హమాలీలు,జిన్నింగ్ హమాలీలు ఉన్నారు.

ప్రాణం చాలా విలువైనది

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: అనంతపురంలో మంగళవారం నిర్వహించిన

జాతీయ రహదారి భద్రతా ముగింపు వారోత్సవాలులో పాల్గొని మంత్రి ఉషాశ్రీ చరణ్ స్కూటర్ నడిపారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ - అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. అనంతరం వారోత్సవాలుపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పలు పోటీలలో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది.

సర్వేను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: గ్రామ కంఠం సర్వేను వేగవంతం చేయాలని జగనన్న పల్లె వెలుగు, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు , భూ రక్ష పథకంలో భాగంగా గ్రామకంఠం భూముల సర్వే, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై మంగళవారం పాల్తూరు, హవళిగి పంచాయతీ కార్యదర్శులు సురేష్, రామకృష్ణ, వీఆర్వో పక్కిరప్ప వారి గ్రామాల్లో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేర్లు కలిసి గ్రామాల్లో శానిటేషన్ స్వచ్ఛ గ్రామాలను తీర్చిదిద్దాలని సూచించారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు నుండి హవళిగి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామ సర్పంచ్ బ్యాలారాణీ రాజశేఖర్ పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యం పనులు చేయడం జరిగిందని, రహదారి పై రంధ్రం పడడంతో రాకపోకలు కు చాలా ఇబ్బందిగా, ప్రమాదంగా ఉంది. రెండు రోజుల క్రితం హవళిగి- పాల్తూరు ప్యాచ్‌వర్క్ కూడా స్పందించకుండా దాని నిమరమ్మతులు చేయలేదు. మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పేదల పక్షపాతి విశాలాంధ్ర

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కార్మిక ,కర్షక రైతు, కూలీ, పేదల కోసం నిస్వార్థంతో పనిచేసిన పత్రిక విశాలాంధ్ర అని డి.టి.నాగరాజు, ఆర్.ఐ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ 70 సంవత్సరాలు పైబడి పేదల కోసం పాటుపడిన పత్రిక విశాలాంధ్ర అని కొనియాడారు. విశాలాంధ్ర పాత్రికేయులు తిప్పేస్వామి, మల్లికార్జున, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినికి గాయాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: మండల పరిధిలోని బోరంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో హాస్టల్ విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. సంక్రాంతి సెలవులకు ఊరికి వెళ్ళిన హాస్టల్ విద్యార్థి మారెక్క తన తండ్రి ఓబన్నతో కలిసి ద్విచక్ర వాహనంలో కళ్యాణదుర్గం వస్తుండగా బోరంపల్లి సమీపంలో వెనుక భాగం నుంచి వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో విద్యార్థిని మారెక్క తలకు బలమైన గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ లో కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు: కసాపురం రోడ్డులోని పాత శివాలయం సమీపంలో మంగళవారం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కావలసిన విద్య సామాగ్రి ,పుస్తకాలు ,కుర్చీలు వీరశైలి లింగాయత్ డైరెక్టర్ యుగంధర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి ,మైమున్ బి పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ ఉడదాల ప్రభాకర్ ,బ్రహ్మ , అంగన్వాడి సువర్ వేజర్ శ్రీదేవి పాల్గొన్నారు.

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో మంగళవారం ఉరివేసుకొని దాసరి కళావతి (22)అనే మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మవరం టౌన్ లో నివాసముంటున్న దాసరి ఆంజనేయులు చిన్న కుమారుడైనా బాలకృష్ణ కి ఇచ్చి 2017 జులై లో యాడికి చెందిన కళావతి వివాహం అయిందని, అప్పటినుంచి యాడికిలోని లాలెప్ప కాలనీలో నివాసముంటు చేనేత మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నారని, కళావతి రెండు సంవత్సరాల నుండి ఛాతి నొప్పితో బాధపడుతుండగా తాడిపత్రి ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స చేపిస్తున్న తగ్గక పోవడంతో మనస్తా పానికి గురై ఇంట్లో ఎవరు లేనిసమయంలో ఉరివేసుకుందని తెలిపారు. కాగా మృతురాలికి భర్త, కూతురు, కుమారుడు వున్నారు. కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎ ఎస్ ఐ శ్రీధర్ బాబు తెలిపారు.

లబ్ధిదారులకు రూ.5లక్షలు కేటాయించాలి

విశాలాంధ్ర-కూడేరు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ ఆదేశాల మేరకు సీపీఐ రాష్ట్రసమితి పిలుపులో భాగంగా ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు,మండలం నారాయణపురం గ్రామాల్లో మంగళవారం గడప గడపకి వచ్చిన మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన జగన్ అన్న ఇల్లు నిర్మాణానికి రూ.1,80,000 కాకుండా ఐదు లక్షల కేటాయించాలని, ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు అర్జీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఉరవకొండ నియోజకవర్గం తాలూకా కార్యదర్శి జై మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా అర్భటాల పేరుతో ప్రతి ఒక్కరికి జగనన్న ఇంటి కల నెరవేరుస్తున్నామని, ఒక పుస్తకం ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రజలకు ఇల్లు నిర్మాణానికి రూ.1,80,000 ఇవ్వడం వల్ల దానితో ఏమాత్రం ఇల్లు కట్టలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన అనంతపురం కలెక్టరేట్ వద్ద లబ్ధిదారులతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం రూరల్ మండల పరిధిలోని పూలకుంట గ్రామం లో జగనన్న ఇళ్ళ స్థలాల వద్ద ఆపార్టీ నాయకులు పర్యటించారు.సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామక్రిష్ణ రైతు సంఘం నాయకుడు వన్నా రెడ్డి స్థానిక నాయకులతో కలసి జగనన్న ఇళ్ళ లబ్దిదారులతో అర్జీలు సేకరించారు. రైతు సంఘం నాయకుడు నాగేషు, శాఖ కార్యదర్శి అజయ్ కుమార్ రెడ్డి,నాయకులు రాజప్ప అక్కులన్న, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శివ శంకర, ప్రసాద్, బయన్న తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: రాప్తాదు,నియోజవర్గ సహాయ కార్యదర్శి ఎస్ నాగరాజు మంగళవారం ఆత్మకూరు మండలం పి.యాలేరు గోరి దిండ్లలో నిర్మిస్తున్నటువంటి జగనన్న ఇళ్లను ఆత్మకూరు మండల కార్యదర్శి నీలపాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి బండారు శివ పరిశీలించడం జరిగింది. ఇక్కడ నిర్వహిస్తున్నటువంటి 80 ఇళ్లలో కనీసం ఐదు శాతం ఇల్లు కూడా పూర్తి చేయకపోగా పునాదులకే పరిమితమైన ఇల్లు కనీసం పునాది కూడా వేసుకోలేనటువంటి ఇల్లు ఇక్కడ చాలా ఉన్నాయి అని పేర్కొన్నారు. కొద్దిగ అప్పులు చేసుకున్నటువంటి లబ్ధిదారులు 6 నుంచి 7 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఖర్చవుతుందని, అందుకోసమే అప్పు చేసే పరిస్థితి లేక చానా ఇల్లు నిర్మాణం కుంటుపడతా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ సెక్రెటరీ గోవిందు, నారాయణమ్మ, గోపాల్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీల సాధనకు బస్సు యాత్ర

నేడు ప్రారంభించనున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో 25న బస్సు యాత్ర ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి 4 న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురానికి బస్సు యాత్ర చేరుతుందని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి చిరంజీవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకుడు మధు,ప్రత్యేక హెూదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ తోపాటు విద్యార్థి,యువజన రాష్ట్ర నాయకులు హాజరౌతారన్నారు.ముందుగా బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారన్నారు.అనంతరం ఆర్టీసి బస్టాండ్ వద్ద నున్న పివికెకె కళాశాల వరకు విద్యార్థులు యువతతో ర్యాలీ నిర్వహిస్తారన్నారు. అనంతరం బహిరంగ సభ వుంటుందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు యువజన, ప్రజా సంఘా లు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని కొర్రకోడు డ్యాం లోకి ప్రధానమంత్రి మచ్చ సంపద యోజన పథకం కింద ఎనిమిది లక్షల చేప పిల్లలను ప్రభుత్వం సబ్సిడీ 60 శాతం లబ్ధిదారుని, వాటా 40 శాతంతో మంగళవారం ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర యాదవ్, ఎంపిటిసి శివలాల్ రెడ్డి, అగ్రి చైర్మన్ మేరీ నిర్మలమ్మ, తెలుగుదేశం నాయకులు శ్రీధర్ చౌదరి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులు భర్తీకి ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ఉరవకొండ: మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల భర్తీకి మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. పట్టణానికి సంబంధించి 5 సచివాలయంలకు గాను16 ఆశా వర్కర్ల పోస్టులు మంజూరు కాగా వీటికి 52 మంది అభ్యర్థులు దరకాస్తులు చేసుకున్నారు. ఇందులో 8 మంది అభ్యర్థుల దరకాస్తులు తిరస్కరణకు గురికాగా మిగిలిన 44 అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించగా వీరిలో 40 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థులకు కమిటీ చైర్ పర్సన్ గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ , పంచాయితి కార్యదర్శి గౌస్ సాహెబ్ , డాక్టర్ సాహితీ, డాక్టర్ వినిత , లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గణేష్ బాబు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మి నాయక్ ఆధ్వర్యంలో రాత పరీక్షలు మరియు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. పోస్టులు కు సంబంధించి సచివాలయం -1 కు 3 ఖాళీలు, రెండవ సచివాలయం కు 3, మూడవ సచివాలయం కు 6 నాల్గవ సచివాలయం కు 2, మరియు సచివాలయం -5 కు 2 ఖాళీలకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. పట్టణ ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, మోతిలాల్ నాయక్, సచివలయం ఆరోగ్య కార్యకర్తలు సుభాషిణి, మాలశ్రీ, అర్చన, సుమలత, లక్ష్మి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జి రామచంద్రయ్య సిబ్బందితో పాటు మంగళవారం గాజుల మల్లాపురము గ్రామానికి వెళ్లే దారిలో మరెమ్మ గుడి సమీపంలో ఉన్న దాసరి నాగప్ప వద్ద హైవేస్ 90 ఎం.ఎల్ 144 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-శెట్టూరు: మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కనుకూరు, ములకలేడు, శెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

స్టడీ మెటీరియల్ అందజేశారు. ఫిరోజ్ ఖాన్, భాస్కర్, అబ్దుల్, అశోక్ కుమార్, రవికుమార్, రాజన్న,ఓబులేష్ రూప, మారెప్ప, తిప్పే స్వామి, వెంకటేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

26న ట్రాక్టర్ల ర్యాలీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శింగనమల: నార్పల మండల కేంద్రంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జనవరి 26వ తారీఖున ట్రాక్టర్లతో ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాము ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచన ప్రకారం సీ2ం 50 మద్దతు ధరల అమలు గ్యారెంటీ చట్టం చేయాలని, ప్రభుత్వం ఏకపక్షంగా చేసిన కమిటీని రద్దు చేయాలని, సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంతో చర్చించి కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తులు ఖర్చులు పెరిగిపోవడం వలన రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు కూడా రాకపోవడంతో రైతుల అప్పుల పాలు అవుతున్నారని, రైతులు కౌలు రైతులఅన్ని రకాల రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో వ్యవసాయానికి మీటర్ల అమర్చే చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. నిత్యం కరువులు వరదలు, తెగుళ్ళు, నిత్య కృత్యా లయ్యాయని, దీనిఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులకు మేలు చేసే విధంగా సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నార్పల మండల అధ్యక్ష కార్యదర్శులు జోసెఫ్, మారుతి ప్రసాద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేపల రామాంజి, రైతులు సాయినాథ్ రెడ్డి, నిమ్మకాయల రమేష్ , దిలీప్, బాలాజీ, ప్రసాద్, మంజు, శివారెడ్డి, గపూర్, పెద్దన్న, రామాంజనేయులు, రాజు పాల్గొన్నారు.

ఉగాది నాటికి 9199 ఇళ్లు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం కింద అనంతపురము డివిజన్లో మొత్తం 9199 ఇళ్ల నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనలో భాగంగా ఇప్పటివరకూ 3581 ఇళ్ల నిర్మించగలిగామని, మరో 5618 ఇళ్ల నిర్మించాల్సి ఉందన్నారు. హౌసింగ్ బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేస్తున్నామని, ఉగాది వరకూ కూలీల కొరత కూడా ఉండనందున నిర్మాణాలు వేగవంతం చేసేందుకు మంచి అవకాశం ఉందన్నారు. పేదలందరికీ ఇళ్ల ఎక్కువగా మంజూరైన మునిసిపాలిటీలలో అధికారులు దృష్టిసారిస్తే లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ఆర్డీవో మధుసూదన్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ భాగ్యరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ ఎహసాన్ బాషా, ఆస్సెట్ సీఈవో కేశవనాయుడు, అనంతపురము నగర మునిసిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, జెడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఫేస్ యాఫ్ రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పేస్ యాప్ నిబంధనలతో అంగన్వాడీలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, దీనిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఉరవకొండ డివిజన్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సెల్ ఫోన్ లు సక్రమంగా పనిచేయడం లేదన్నారు. స్వతహాగా సెల్ఫోన్లో కొనడానికి అంగన్వాడీ కార్యకర్తలకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నెట్వర్క్ లేకపోవడంతో ఫేస్ యాప్ వేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయలక్ష్మి,దుర్గాదేవి,అరుణకాంతమ్మ శశికళ,అశ్వతమ్మ, రామాంజనమ్మ,లక్ష్మీదేవి,తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 2401, జెఐఎస్. తిమ్మయ్యరోడ్డు (కంటోన్మెంట్), పూనె-411 001. కన్స్యూమర్ ఫైనాన్స్ డివిజన్: కొత్త సం.34, జి.ఎన్. చెట్టి రోడ్డు, టి.నగర్, చెన్నై-600 017

స్టేట్ ఆఫీస్: 202 & 203, 2వ అంతస్తు, మినర్వ హౌస్, 94, ఎస్.డి. రోడ్డు, సికింద్రాబాద్-500003

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

అనుబంధం4- (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 నిబంధన 8 (1)కింద)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) (సర్ఫేసీ చట్టం) కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **202 & 203, 2వ అంతస్తు, మినర్వ హౌస్, 94, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్‌లో కార్యాలయం కలిగియున్న ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువసంతకందారు, ఋణగ్రహీతలైన **ఋణగ్రహీత (1) శ్రీ పాల నాగేష్‌బాబు, తండ్రి పి కృష్ణమూర్తి (ఋణగ్రహీత) మరియు (2) శ్రీమతి బొస్యం మహేశ్వరి, తండ్రి బొస్యం చిన్న మద్ది (సహ-ఋణగ్రహీత), ఇద్దరి నివాసం: డి.నం.6-3-562, మారుతినగర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్-515001** వద్ద. వీరికి నోటీసులో పేర్కొన్నవిధముగా ఋణ ఒప్పందాలు ఎకెపి05003ఎం & ఎకెపి05004ఎం కు సంబంధించి ఒప్పందం నం.ఎకెపి05003ఎం లో **రూ.11,47,585/1 (పదకొండు లక్షల నలభై ఏడు వేల ఐదువందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు ఎకెపి05004ఎంలో **రూ. 9,20,411/- (తొమ్మిది లక్షల ఇరవై వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే) మొత్తంగా రూ.20,67,996/- (ఇరవై లక్షల అరవైఏడు వేల తొమ్మిది వందల తొంభైఆరు రూపాయలు మాత్రమే)**లను 04.10.2021 నాటి నోటీసు తేదీ నుండి 60 దినములలో చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ **తేదీ : 04/10/2021**న డిమాండ్‌నోటీసు జారీచేయడమైనది. ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత(లు) మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు చట్టంలోని సెక్షన్ 13(4), నిబంధన 9 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **21.01.2023** న స్వాధీనపర్చుకున్నట్లు ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీ చేయడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపరాదని ఏవేని లావాదేవీలు **10.09.2021 నాటికి రూ.20,67,996/- (ఇరవై లక్షల అరవైఏడు వేల తొమ్మిది వందల తొంభైఆరు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను ఎం/ఎస్. **ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్.,** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు: (హామీగా పెట్టినది): ఈ కింది సరిహద్దులతో అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, అనంతపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఎస్.నం.233-1లో ఎసి. 0.01.06 సెంట్లు లేదా 46.88 చదరపు గజాల కొలత, ప్లాట్ నం.29, ఎల్.పి.నం. 137/61, డి.నం. 6-3-562తో ఉన్న 440 చదరపు అడుగుల భవనంతో ఉన్న భూమి మరియు భవనం యొక్క ఆస్తి యావత్తు. హద్దులు: ఉత్తరం: 13 అ।।ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.30, తూర్పు: హెచ్.నం.6-3-563, పడమర: ప్లాట్ నం.28, కొలత: తూర్పు-పడమర: 20 అ।।లు లేదా 6.09 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 22 అ।।లు లేదా 6.70 మీటర్లు; సామాను, స్థాపిత వస్తువులు, తత్సంబంధ సామాను తోపాటు పైన పేర్కొన్న స్థలంలో నిర్మించిన భవనం

తేదీ : 21.01.2023 | **సం/- అధీకృత అధికారి**

ప్రదేశము : అనంతపూర్ | **ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**

చెదరని జ్ఞాపకం..18 ఏళ్లైనా తరగని అభిమానం

విశాలాంధ్ర-రాప్తాదు: మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర అస్తమించి.. 18ఏళ్లైనా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని.. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఆయన 18వ వర్ధంతి సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన అభిమానులేనని మాజీ మంత్రి పరిటాల సునీత, టీడీపీ అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామం రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా నిరాడంబరంగా వర్ధంతి నిర్వహించాలని పరిటాల కుటుంబ సభ్యులు భావించామని, అయితే జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి అభిమానులు వస్తామని చెప్పడంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం పరిటాల ఘాట్ వద్ద పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబసభ్యులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులర్పించి.. జోహార్ పరిటాల రవన్న అంటూ నినాదాలు చేశారు. నందమూరి కుటుంబం నుంచి సినీ నటుడు తారకరత్న తో పాటు, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బి.కె పార్థసారథి, మాజీ పార్లమెంట్ సభ్యుడు నిమ్మల కృష్ణప్ప, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, ఈరన్న, మాజీ మంత్రి పల్లె



రఘునాథ్‌రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు, సవితమ్మతోపాటు వలువురు ప్రముఖులు తరలివచ్చి ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. పరిటాల రవీంద్ర మరణించి.. 18ఏళ్లు గడిచినా చెదరని జ్ఞాపకాలుగా ఉంటూ అభిమానం చెక్కుచెదరలేదని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ స్థాయిలో జనం వచ్చి ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించడం చూస్తే ఆయన జనంలో ఎంత బలంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు పేద ప్రజల పక్షాన, పెత్తందార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తనతో పాటు తమ కుటుంబ సభ్యులంతా పని చేస్తున్నామన్నారు. పరిటాల కుటుంబం, నందమూరి కుటుంబం వేర్వేరు కాదని సినీ నటుడు నందమూరి తారకరత్న అన్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన వెంకటాపురం వచ్చారు. శ్రీరామ్ తో కలసి ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రవి కుటుంబసభ్యులతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా తారకరత్న మాట్లాడుతూ పరిటాల రవీంద్ర నాకు సోదర సమానుడన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -శింగనమల: తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు అనంతపురంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నివాసానికి వచ్చిన కార్యకర్తలు నాయకులు పూలమాలలు బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. దండు విజయ్ కుమార్, పెద్ద నాగముని, మాజీ ఎంపీటీసీ చంద్రాయుదు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నరేంద్ర కుమార్ యాదవ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి చిన్న పెద్దన్న, బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి కోయగూర పెద్దన్న, దేగల కిరణ్, దేగల హరీష్, ఎస్సీ సెల్ నాయకులు డాల్ వీరనారాయణ, ఎర్రి స్వామి, శ్రీనివాస్ నాయక్, సుదర్శన్ నాయక్, తరిమెల చిరంజీవి, మైనార్టీ నాయకుడు, ఫక్రుద్దీన్, నార్పల నరేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, జనవరి 2023

మండలానికి 2609 ఇళ్లు మంజూరు

విశాలాంధ్ర - అగళి : అగళి మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 2609 ఇళ్లు మంజూరు చేసినట్లు ఎంపీపీ రేణుక కామరాజు తెలిపారు.ప్రభుత్వం ఏర్పడ్డాక వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చిన పక్క ఇళ్లకు ఎటకెళ్లకు మోక్షం లభించిందిని. ఈ మేరకు పంచాయతీల వారిగా మంజూరైనా వివరాలు ఇలా వున్నాయి. అగళి పంచాయతీ కి 582 ఇళ్లు ఇరిగేపల్లి పంచాయతీ కి 89 ఇళ్ళు, హళ్లికేరా పంచాయతీ కి 124 ఇళ్లు, మధూడి పంచాయతీ కి 156 ఇళ్లు, పి. బ్యాడిగేరా పంచాయతీ కి 94 ఇళ్లు, రాగినింగణపల్లి పంచాయతీ 332 ఇళ్లు, రావుడి పంచాయతీ కి 366 ఇళ్లు, ఇనగలూరు పంచాయతీ కి 214 ఇళ్లు, హుళ్లేకేరాదేవరాహళ్లి పంచాయతీ కి 97 ఇళ్లు, నరసింహాబుది పంచాయతీ కి 275 ఇళ్లు, కోడిహళ్లి పంచాయతీ కి 280 ఇళ్లు మంజూరైనట్లు ఎంపీపీ వివరించారు. ఇందులో స్వంతం గా ఇల్లాస్థలాలు వున్నా 2012 మందికి లేఔట్ లో 597మందికి ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు.

నేడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రాక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణ పరిధిలోని తుప్పర్తి లేఅవుట్ నందు జగనన్న ఇళ్ల నిర్మాణాలు,వాటి మౌలిక సదుపాయాలు పై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ బుధవారం ధర్మవరంకు సాయంత్రం నాలుగు గంటలకు రావడం జరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. అనంతరం వారుమాట్లాడుతూ నేటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల నిర్మాణం చేపడుతామని ఎన్నికల హామీలో ఇచ్చి, నేడు కేవలం ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ .1,80,000 మాత్రమే ఇచ్చి ,చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే డబ్బు ఏమాత్రం సరిపోవటం లేదని, లబ్ధిదారులు అప్పులు చేసి, తమ ఇంటిని నిర్మాణం చేసుకుంటున్నారని తెలిపారు. హౌసింగ్ ఆఫీస్ ద్వారా లబ్ధిదారులకు బిల్లులు కూడా 100 శాతం రావటం లేదని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ఇళ్ల లబ్ధిదారులతో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేరుగా మాట్లాడడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ సమస్యలను తెలుపుతూ ఈ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మెరుగైన పౌర సేవలందించాలి

విశాలాంధ్ర-నల్లచెరువురూరల్: జనవరి 24సచివాలయ అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవలందించడంలో మనసు పెట్టి పనిచేయండి, ప్రజలకందించాల్సిన సేవల విషయంలో నిర్ణీత కాలపరిమితి కోసం వేచి చూడకుండా వెంటనే పరిష్కరించండని జిల్లా

కలెక్టర్ బసంత కుమార్ ఆదేశించారు. మంగళవారం నల్లచెరువు మండలంలోని యం.అగ్రహారం, ఓరువాయి, తలమర్ల వాండ్ల పల్లి గ్రామాలలో గ్రామ సచివాలయలు మరియు ఈ క్రాప్ బుకింగ్ పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ముందుగా గ్రామ సచివాలయాలలో ఏర్పాటు చేసిన సేవలకు సంబంధించి బోర్డులను కలెక్టర్ పరిశీలించారు. సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ కచ్చితంగా పాటించాలని తెలిపారు. తప్పనిసరి సాయంత్రం వరకు సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో వుండాలి, స్పందన వినతులు స్వీకరించాలన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించండి..... ఎం అగ్రహారం గ్రామ సచివాలయం తనిఖీ అనంతరం జిల్లా కలెక్టర్ ద్విచక్ర వాహనం బయలుదేరి మద్దిమడుగు వెంకటరమణ అనే రైతు టమాట పంటను పరిశీలించారు. ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తలమర్ల వాండ్ల గ్రామమునందు హరినాథ్ నాయుడు పంట పొలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో శకుంతల, వ్యవసాయ అధికారి భారతి, అగ్రికల్చర్ ఏడి సత్యనారాయణ కార్యదర్శిలు రమనప్ప నాయుడు, గోపినాథ్, సచివాలయ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలికలను సమానంగా పెంచాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : బాల బాలికలను లింగ వివక్ష చూపకుండా సమానంగా

పెంచాలని జిల్లా కలెక్టరు బసంత్ కుమార్ తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబరు లో విద్యా వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ, బాల బాలికలకు ఇద్దరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. ఒకరిని ఎక్కువ ఇంకొకరిని తక్కువగా చూడరాదన్నారు. ప్రజలలో అవగాహన కల్పించి ఆడపిల్లలను రక్షించుకుందామన్నారు. లింగ వివక్షతను, గర్భస్థలింగ నిర్ధారణను వ్యతిరేకించాలన్నారు. బాలికలు ఎందులోనూ తీసుకోరని ఉన్నత విద్యకు తల్లిదండ్రులు అవకాశం కల్పించాలన్నారు. వారం రోజులపాటు నిర్వహించిన బాలికల దినోత్సవం సందర్భంగా వకృత్యపు పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన 9 మందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులు కలెక్టర్ అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి, జిల్లా వైద్యాధికారి ఎస్ వి కృష్ణారెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ కుమారి, డి ఐ ఓ డాక్టరు కృష్ణయ్య, డి పి ఎం కుళ్లాయప్ప, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని గుట్ట కింద పల్లెలో గల పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ ను మంగళవారం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ కవి, ప్రభుత్వ కళాశాల స్థలదాత శిరిపి ఆంజనేయులు వారసులు మురళి, ఆంజనేయ ప్రసాద్ లు విద్యార్థుల కొరకు ఈ ఆర్ఓ ప్లాంట్ ను విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. దాత మురళి జల పూజలు నిర్వహించి ప్లాంటును ప్రారంభించారు. అధ్యాపకులు బాలస్వామి, కళ్యాణి, నటరాజ్ నాయుడు, రాజేష్, బాలజ్యోతి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల పరిధిలోని ఒరువాయు సచివాలయంను మంగళవారం ఎంపీపీ రమణారెడ్డి సందర్శించి హాజరుపట్టికను పరిశీలించారు. సిబ్బంది, వాలింటర్లుతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజలకి అందుబాటులో ఉంటూ సచివాలయనీకి విచ్చేసే వారి పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యదర్శి గోపి.తదితరులు ఉన్నారు.

జిల్లా హాకీ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 26వ తేదీ గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉమ్మడి అనంతపురం జిల్లా అండర్ 19 బాలుర జిల్లా హాకీ జట్టు ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి జిల్లా ముఖ్య శిక్షకుడు జగన్నాథ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జిల్లా హాకీ జట్టు వారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు కాకినాడలో జరగబోవు రాష్ట్రస్థాయి షాప్ హాకీ లీగ్ లో పాల్గొంటారని తెలిపారు.

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - అగళి : బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని ఎస్ ఓ

నాగరాత్నమ్మ, ఐసిడిఎస్ సూపెర్వైజర్ లీలావతి లు సూచించారు. స్థానిక కెజిబివి బాలికల పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. వారు బాలికలకు సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు విద్య,ఆరోగ్యం, బాల్య వివాహాలు, భ్రూణహత్యలు సమాజంలో ఎదుగుదల తదితర అంశాలపై అవగాహనా కల్పించారు. అనంతరం కేజీబీవీ పాఠశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో పాఠశాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిధులు పెంపు పట్ల హర్షం

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల కలా పరిమితి నిధుల పెంపు పట్ల వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జి.ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల కులాల కోసం ప్రత్యేక చొరువ తీసుకొని సబ్ ప్లాన్ నిధులు చట్టం ఏర్పాటు చేశారన్నారు.

ఉత్తమ ఎన్నికల అధికారిని ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయితీ నందు వెంకటరెడ్డి పల్లి గ్రామ సచివాలయం నందు మహిళా పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న మున్ని మహిళ పోలీసుగా విధులు నిర్వహిస్తూ ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించినందుకు మున్ని కి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్నికల పనులు నిర్వహణ అధికారిగా అవార్డుకు 2022 ఎన్నికయినది. ఈమెకు అవార్డు ను 13 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని 25.01.2023 వ తేదిన విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ప్రదానోత్సవం అవార్డు కు ఎన్నికయినదని పెనుకొండ డివిజన్ ఎన్నికల పనులు నిర్వహణాధికారి అశ్వత్ నారాయణ తెలిపారు.

క్రికెట్ పోటీలకు క్రీడాకారిణి ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న జి. సాయిలత సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీలం రమేష్ రెడ్డి పేర్కొన్నారు. కర్ణాటకలోని మైసూర్ యూనివర్సిటీలో జరిగే ఈ క్రికెట్ పోటీలకోసం అనంతపూర్ ఆర్డీటి స్టేడియంలో ఎస్కే యూనివర్సిటీ తరపున వారం రోజుల శిక్షణకు ఎంపికైందని ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఫిజికల్ డైరెక్టర్ సయ్యద్ అభినందించారు.

ఈ క్రాప్‌కింగ్ పరిశీలిన

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని తనకల్లు -2 సచివాలయ పరిధిలోని కుంటమరవ కు చెందిన రైతు షాహినా రబీలో సాగు చేసిన టమోటా పంటను జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ మంగళవారం పొలమును పరిశీలించారు. ముందుగా వైసీపీ నాయకులు హేమ శేఖర్ రెడ్డి కలెక్టర్ వసంత కుమార్ ను సాధారంగా ఆహ్వానించి దుశ్యాలవ పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, వాటి వలన అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలోని సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అధికారి వై వి సుబ్బారావు, ఏ ఈ ఓ నయాజ్, వీఆర్వో విజయ్ కుమార్, ఎంపీఈవో మెహతాజ్, సచివాలయ సిబ్బంది మహేష్, భార్గవి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, భయ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్ర ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : కీర్తిశేషులు పరిటాల రవీంద్ర ఆశయాలను టిడిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు శ్రేయో భిలాషులు కొనసాగించాలని టిడిపి నాయకులు కమతం కాట మయ్య, ఫణి కుమార్, కునుతురు వేణుగోపాల్ రెడ్డి,ముత్యాలప్ప నాయుడు,పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పరిటాల రవీంద్ర 18వ వర్ధంతిని టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ పురవీధులలో ర్యాలీగా వెళ్లి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు తెలుగు మహిళ నాయకురాలు బేబీ, సాహెబ్బి పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని పలుచోట్ల గల ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయా వార్డు ఇన్చార్జులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మహేష్ చౌదరి, గొట్లూరు శీన, పోతుకుంట లక్ష్మన్న, పరీసే సుధాకర్,అంబటి సనత్,మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, చిగిచెర్ల రాఘవరెడ్డి,గోశాల శ్రీరాములు,రవీంద్ర,రాళ్లపల్లి షరీఫ్,కొత్తపేట ఆది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం

ఎంసిపల్లి లో ఇటీవల మృతి చెందిన బాధితుడి పని కుటుంబానికి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకుల చేత లక్ష 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎంసి పల్లి గ్రామానికి చెందిన ఫణి కుటుంబానికి రాప్తాడు ఎమ్మెల్యే బాసటగా నిలిచారు. పణి వారి కుటుంబ పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారి కుటుంబానికి 1,50,000ల రూపాయల సాయాన్ని ఇటీవల ప్రకటించారు. ఈ మొత్తాన్ని స్థానిక నాయకుల ద్వారా మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

దేవాలయమునకు సూర్య ప్రభ ,శేష వాహనాలు



విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయమునకు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఇత్తడితో తయారుచేసిన సూర్యప్రభ వాహనము, శేష వాహనమును దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ వాహనాలకు అర్చకులు భాను ప్రకాష్, మకరంద బాబు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ, దాతల పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దాతలను ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సూర్యప్రభ వాహన దాతలుగా (విలువ. రూ .3,35,000)డిఎస్ఎమ్.. దుగ్గు సుందరేస్, దుగ్గు మహేశ్వరి, కుమారుడు దుగ్గు శ్రీహరి వ్యవహరించారు. తదుపరి శేష వాహన దాతలుగా (విలువ..రూ.2, 25,000) ఆదిమూలం రామిశెట్టి జ్ఞాపకార్థం భార్య ఆదిమూలం యశోదమ్మ, కుమారుడు లక్ష్మీ చెన్నకేశవ, కోడలు లక్ష్మీ హరిణి, మనవరాళ్లు కుమ్ముదా, వల్లభి పలశృతి వ్యవహరించడం జరిగిందన్నారు. చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఈవో వెంకటేశులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, అర్చకులు, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, ఆలయ సిబ్బంది దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అజంతా కృష్ణ, సత్రశాల అశ్వత్త నారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ విధానంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : రైతులు నూతన వ్యవసాయ విధానంతో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లి లో పొలంబడి నిర్వహించారు. గ్రామంలోని ఈశ్వర్ రెడ్డి పొలంలో వేరుశనగ,

మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులతో పాటు ఆయన పరిశీలించారు. ఈ పంటలపై సాగుబడి విధానం ఎరువులు వాడకం సస్య రక్షణ దిగుబడి విధానంలో మెలుకవులు అధికారులు వివరించారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనల తో పంటలు పెట్టి అధిక దిగుబడి సాధించాలని సూచించారు. చీడపురుగులు ఆశించకుండా ముందుగానే అరికట్టుటకు తగిన మందులు పిచికారి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు. ఆర్ సి ఏ డి సనావుల్లా, ఏ ఓ లు శశిధర్ రెడ్డి, వెంకట బ్రహ్మం, వైసీపీ కన్వీనర్ రంగారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఋషికేశవరెడ్డి పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి దొరకట్ట గ్రామానికి చెందిన వెంకటేష్ పొలంలో జిల్లా పంట కోత ప్రయోగాల పరిశీలక అధికారి జిల్లా ఆర్థిక గణాంక అధికారి అయిన విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట ప్రయోగాలు నిర్వహించారు. ఐద ఇంటూ ఐదు మీటర్ల కొలతల గాను 21 కేజీల 200 గ్రాముల పంట దిగుబడి వచ్చినది అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణాంకఅధికారి మల్లికార్జున, వ్యవసాయ సహాయ అధికారి అంజాద్బాషా, సహాయ గణాంక అధికారి రమణ, విఏ నరేంద్ర రైతులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని బి.జీ హళ్లి గ్రామపంచాయతీలో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి కె. ఈరన్న తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు బి.జీ హళ్లి గ్రామంలో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

అత్యాచార కేసు నమోదు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రానికి చెందిన మహిళపై బి. రామంజి (చిట్టి) అనే ఇతను మహిళపై అత్యాచారానికి పాల్పడినట్లు అతనిపై సెక్షన్ 376/511/452 కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు. బాధితులు తెలియజేసిన వివరాల మేరకు మహిళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇతను అత్యాచారయత్నం చేయగా ఆమె గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో వస్తున్న భర్త పట్టుకోడానికి ప్రయత్నం చేయగా భర్తను తోసేసి వెళ్లిపోయాడని, ఈ క్రమంలో మహిళకు గాయాలు కావడం జరిగిందని వారు తెలియజేశారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రానికి చెందిన వైసిపి నాయకులు పొరకల రమణకు జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా, నల్లమాడ మండల కన్వీనర్గా కుళ్లాయినారక్, మండల టౌన్ కన్వీనర్ గా వేణుగోపాలకు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం ప్రజాశక్తి విలేఖరి రమణ ఆధ్వర్యంలో వారికి పూలమాళలతో దుశ్యాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమాడ పంచాయితిని మేజర్ పంచాయతీగా పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా న్యాయం చేస్తామని హామిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-గోరంట్ల: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దాదాపు 90% పైగా పూర్తి చేయటం జరిగిందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోని అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల మండలంలోని వడిగేపల్లి పంచాయతీ లో గల దేవుల చెరువు, బుడ్డపల్లి, పులగూర్ల పల్లి తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాల గుడ్లకు గ్రామ గ్రామాన మహిళలు హారతులు పట్టడంతో పాటు ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ ప్రమీల మూర్తి, తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, సింగిల్ విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, శివ శంకర్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, రాజేంద్రప్రసాద్, నాగభూషణ్ రెడ్డి, అగ్రి చేర్మెన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి ఆర్ వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచులు ముసలి రెడ్డి, అశ్వర్థ రెడ్డి, నర్సిరెడ్డి వాసుదేవ నాయక్, సూర్య ప్రకాష్ రెడ్డి, ఆది, ప్రభావతి, మాజీ సర్పంచ్ సుశీల బాయి శంకర్ నాయక్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, బుల్లెట్ బాబు, రామాంజనేయులు బోర్వెల్ రాము, వార్డు మెంబర్లు రంగారెడ్డి, తులసి కుమార్, అతా వుల్లా,హిదాయ తుల్లా, వైశాలి జయశంకర్ రెడ్డి, వీరనారాయణరెడ్డి, చన్న రాయుడు, మారెప్ప తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అమడగూరు: ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను సచివాలయ వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హత గల వారందరికీ కూడా అందించడం జరుగుతుందని, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధి చీకరేవులపల్లి గ్రామపంచాయతీలోని రెడ్డివారి పల్లి, సీతి రెడ్డిపల్లి, సికిరేవులపల్లి, గంగిరెడ్డిపల్లి, బలక వారి పల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం వలన కలిగిన లబ్ధిని వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుల మతాలకు పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ప్రజలు కూడా వారి వెంటే ఉన్నారని వారు తెలిపారు. మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, బావాజీ, ఎంపీడీవో నసీమా, డిప్యూటీ తాహసిల్దార్, ఏవో వీర జోష్న, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి,ఎస్ ఐ వెంకీ, ఎం ఈ ఓ రెడ్డప్ప, సర్పంచ్ సురేంద్ర రెడ్డి, షబ్బీర్ భాష, ఉప సర్పంచ్ నవీన్, కార్యదర్శి చంద్ర, హరినాథ్ రెడ్డి, గోపాల్ పలు శాఖల ఇబ్బంధి పాల్గొన్నారు.



గొర్రెల పెంపకపు దారులకు శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం ఉపసంచాలకులు చంద్రశేఖర్,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారులకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధికారి శుభా దాస్ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు మేకల పెంపకాన్ని చేపట్టి, అధిక లాభాలను పొందవచ్చునని తెలిపారు. సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు గొర్రెలకు వాడినట్లయితే పెద్ద జీవాలు చనిపోవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సహాయ సంచాలకులు వీరభద్రయ్య డాక్టర్లు.. శ్రీనివాస్,గురునాథ్ రెడ్డి, శేఖర్, శ్రీనివాసరెడ్డి,జానకి, జిల్లా ప్యాపిలి రాష్ట్ర గొర్రెల పెంపకపుదారుల శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-చిలమత్తూరు: పంచాయితీ పరిధిలోని కాపు చన్నంపల్లి గ్రామంలో మంగళవారం సిడిపిఓ రెడ్డి రమణమ్మ, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులను కిశోర బాలికలను, పిల్లల తల్లులను, విద్యను అభ్యసిస్తున్న చిన్నారులను, సెంటర్ యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దీంతో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ ఇదేవిధంగా ప్రతి గ్రామంలోని అంగన్వాడి కార్యాలయాల్లో కార్యకర్తలు విధులు నిర్వహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త సరిత. గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు గాజుల చంద్రమోహన్, ఎస్ వంశీ కిషోర్, వైవి మురళి తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి కుప్పం నుండి పాదయాత్రను ప్రారంభిస్తున్నారని, ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు పొందిన ఈ పాదయాత్రని ఎవరు ఆపలేరు అన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని ఇందిరమ్మ కాలనీ, అంగన్వాడీ సెంటర్లో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను జిల్లా పిడి. లక్ష్మి కుమారి ఆదేశాల మేరకు సిడిపిఓ లక్ష్మీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం సిడిపిఓ.. మాట్లాడుతూ "ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివినిద్దాం" తదుపరి "బేటి బచావో- బేటి పడావో" అనే అంశాలపై సూపర్వైజర్లతో, అంగన్వాడీ టీచర్లతో చర్చించడం జరిగిందన్నారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు,బడి పిల్లలు అందరూ కూడా మానవహారాన్ని కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజేశ్వరి, మణిమాల, అరుణ, లతా కిరణ్ లతోపాటు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర-రొద్దం: రొద్దం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు

చికిత్స కోసం వచ్చే గర్భిణీలకు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదానం చేస్తున్న ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ క్రిస్టప్ప,డాక్టర్ జగదీష్ బాబు,వైద్య సిబ్బంది నాయకులు తిరుపాల్ నాయుడు,అక్బర్,చెన్నకేశవులు, ప్రసాద్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాఖపై ఆరా

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్:మండల పరిధిలోని ఓరువాయు సచివాలయంలో కలెక్టర్ పర్యటనలో బాగంగా వైద్యశాఖ పై కలెక్టర్ బసంత్ కుమార్ ఆరా తీశారు. అక్కడే ఉన్న సీహెచ్వో రామచంద్రా రెడ్డిని అడగగా ఇక్కడి సిబ్బంది మెటర్నిటి లీవులో ఉన్నదని తెలిపారు. ఎన్సీడిసిడి పై సంతృప్తి వ్యక్తం చేశారు. హెల్త్ అసిస్టెంట్ సూరినారాయణ రెడ్డి.సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న జాతీయ ఉపకార పరీక్ష

విశాలాంధ్ర-కొత్తచెరువు: 2022-23 గాను జరగనున్న జాతీయ ఉపాధి పరీక్ష ఎన్ ఎం ఎం ఎస్ ఫిబ్రవరి 5న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని డీఈవో మీనాక్షమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులు ఆయా పాఠశాలల్లో యు డిస్క్ కోడును ఉపయోగించి ఆ లాగిన్ ను ఓపెన్ చేసి హాల్ టికెట్ తీసుకొని విద్యార్థులకు ఇవ్వాలని ఆమె తెలిపారు.

ట్రోఫీలు అందజేత

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల కేంద్రలోని గీతా మందిరం క్రీడా మైదానంలో గత కొద్దీ రోజులుగా జరుగుతున్న ప్రముఖ రియాల్టర్ పాళ్యం సుధాకర్ క్రికేట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం జరిగింది. ముఖ్య అధితిగా మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు యనమల హరినాథ్ రెడ్డి విచ్చేసి విన్నర్స్, రన్నర్స్ ట్రోఫీలను ఆయన చేతులు మీదుగా అందించారు. యనమల మాట్లాడుతూ ఆటలో గెలుపోటములు సాధారణంగానే స్వీకరించి ముందుకు సాగాలని తెలిపారు.

నేడు గడప గడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇరిగేపల్లి గొల్లహట్టి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, కన్వీనర్ మహేంద్ర మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైకావప్రభుత్వం గత మూడున్నర సంవత్సరంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలు బుక్లెట్లను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి జడ్పీటీసీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,అన్ని శాఖలా అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్స్ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.